# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 06.02.2021

## పెట్రోల్, డీజిల్‌పై పన్నులు మినహాయించాలి
## వంటగ్యాస్ ధరలు సామాన్యులకు అందుబాటులోకి తేవాలి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతూ పేదలను ఆర్థికంగా దోచుకుంటున్నది. ప్రస్తుతం హైదరాబాదులో 14.2 కేజీల వంటగ్యాస్ సిలిండర్ ధర రు. 771.50 ఉండగా, లీటర్ పెట్రోల్ ధర రు. 90.42, డీజిల్ ధర రు. 84.14గా ఉన్నది. 2014లో నరేంద్రమోడి అధికారానికొచ్చేనాటికి లీటర్ పెట్రోల్‌పై రు. 9.48 ఉన్న కేంద్ర పన్నును, నేడు రు. 32.98లకు, లీటర్ డీజిల్‌పై రు. 3.56 ఉన్న కేంద్ర పన్నును రు. 31.83లకు పెంచింది. ఈ ధరలను అదుపు చేయాల్సిన కేంద్రం అదనంగా సెస్‌ను విధించి, రేట్లు పెంచుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులను మినహాయించడం ద్వారా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కట్టెల పొయ్యిపై వంట చేస్తే మహిళలు అనారోగ్యాలపాలవుతారని, గిరిజన ప్రాంతాలతో పాటు, ఇతర ప్రాంతాల్లో కూడా ఉజ్వల పథకం ద్వారా కేంద్రం వంటగ్యాస్ కనెక్షన్లను ఇచ్చింది. సామాన్య ప్రజలు వినియోగించే గ్యాస్ సిలిండర్ సబ్సిడీలో భారీగా కోత పడడంతో ఈ వినియోగదారులపై కూడా పెద్ద ఎత్తున భారం పడుతుంది. 2019 జూన్‌లో 287.27ఉన్న సబ్సిడీ, నేడు కేవలం 40.72 మాత్రమే వినియోగదారుని ఖాతాలో జమవుతున్నది. గ్యాస్ సిలిండర్ ధర పెరిగితే సబ్సిడీ కూడా పెరిగాలి. కానీ అలా జరగడం లేదు. కేంద్రం గత ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో వంటగ్యాస్ సబ్సిడీకి రు. 409 కోట్లు కేటాయించినా, ఒక్క పైసా కూడా ఖర్చుచేయలేదు. భవిష్యత్‌లో ఈ సబ్సిడీని కూడా ఎత్తివేయాలని చూస్తున్నది. సిలిండర్ ధరలు అందుబాటులో లేకపోతే పేదలు మళ్ళీ కట్టెల పొయ్యినే వెతుక్కోవాల్సి వస్తోంది. ఆయిల్ ధరల పెరుగుదల వల్ల నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో పాటు, రవాణా మరియు నిర్మాణ రంగాలు కూడా రోడ్డునపడతాయి. ఈ ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలకు భారంగా మారిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి